**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 07 ఫిబ్రవరి, 2022.

# ఉద్యోగ, ఉపాధ్యాయులపై నిర్బంధాన్ని ఆపండి

పిఆర్‌సిపై ఏకపక్ష ఒప్పందాన్ని వ్యతిరేకించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులపై రాష్ట్రప్రభుత్వం పోలీసుల ద్వారా బెదిరింపులు, హెచ్చరికలు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం జెఎసి నాయకులతో ఏకపక్షంగా వచ్చిన ఒప్పందాన్ని ఉపాధ్యాయ సంఘాలు, కొన్ని ఉద్యోగ సంఘాలు కూడా వ్యతిరేకించాయి. భిన్నాభిప్రాయాన్ని నిర్బంధం ద్వారా అణచివేయాలనుకోవడం అప్రజాస్వామికం. చాలా స్కూల్స్‌లో టీచర్లను పోలీసు స్టేషన్లకు పిలిపించి బెదిరిస్తున్నారు. ఇండ్లకొచ్చి ఆరాలు తీస్తున్నారు. తక్షణం ఉపాధ్యాయులపై కక్షపూరిత చర్యలను ఆపేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

మెరుగైన పిఆర్‌సి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న నిరసనలకు, పిఆర్‌సి ఒప్పందంలో ఏమాత్రం ఉపశమనం లేని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ(యం) మద్దతు ప్రకటిస్తున్నది. ఈ రోజు జరుగుతున్న ధర్నాలను నిరోధించేందుకు ముందస్తుగా అక్రమ అరెస్టులకు పూనుకోవడాన్ని సిపిఐ(యం) ఖండిస్తున్నది. రాష్ట్ర కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ నాయకులను అరెస్టు చేస్తున్నారు. ప్రతి జిల్లాలోనూ నాయకులను హౌస్ అరెస్టులో వుంచారు. తక్షణం నిర్బంధం ఆపి మెరుగైన ఒప్పందం కొరకు నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాలతోనూ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘాలతో చర్చించి సమస్యల్ని పరిష్కరించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి